# ఎడారి కోయిల

## బొమ్మదేవర నాగకుమారి

**ఆమె ఆ ఇంటిగేట్‌దాటి వస్తుండగా— సరిగ్గా అదే టైమ్‌లో మోహన్ వెహికిల్ మీదనుంచి దిగాడు. ఆమెనిచూసి పలకరింపుగా చిర్నవ్వు నవ్వాడు. మల్లె పూవులాంటి ఆ చిర్నవ్వుకే—ఆమె సర్వం మరచిపోయింది.**

ఓవన్—

—టూ—

త్రీ—

ఫోర్...

ఎర్లీ మాణింగ్ ఎక్సర్‌సయిజులు చేస్తోంది రూప.

ట్రాక్ సూట్ వేసుకుందేమో— అది బిగుతుగా ఒంటెన తుక్కపోయి... శరీరంలో ప్రతి ఎత్తు పల్లాన్ని యథాతథంగా ఎక్స్‌పోజ్ చేస్తోంది.

రూప నునులేత మొగ్గలాటి పిల్ల!

యవ్వనం ఉప్పెనలా కమ్ముకొస్తే అల్లల్లాడిపోతున్న ట్లుంటుంది.

ఆ పిల్ల కళ్ళూ— మనస్సూ ఇక్కడ లేవ్!

—ప్రక్క పోర్షన్ మేడమీద ఎక్సర్‌సయిజులు చేస్తోన్న మదన్‌మోహన్‌ని పహరా కాస్తున్నాయ్.

అతని కదలికలకు అనుగుణంగా... మెకానికల్‌గా ఆమె శరీరం కదులుతోంది.

కండలు తిరిగి— కండిషన్‌లోఉన్న అతని స్టీల్ బాడీ కొండల్ని సయితం పిండి చేస్తుందన్న ధీమా కలిగిస్తోంది.

అతను ఎక్సర్‌సైజు మార్చాడు.

బోర్లా పడుకుని— అరచేతుల్ని నేలకానించి— ఛాతీని పైకీ— క్రిందికీ... కదుపుతూ—

రూప తను చేస్తోన్న ఎక్సర్‌సయిజ్‌ని ఆపేసి కిటికీ దగ్గరికొచ్చింది.

పిల్లతెమ్మెర తాకింది— చల్లగా...

ఇప్పుడిప్పుడే తెల్లారుతోంది.

అతను నార్త్— సౌత్‌గా ఎక్సర్‌సయిజ్ చేస్తున్నాడు.

తూర్పు కొండల్లోంచి సూర్యుడు పైకొస్తున్నాడు.

మదన్ ఛాతీ పైకి లేచినప్పుడు— సూర్యుడు కన్పిస్తున్నాడు.

అతని ఛాతీ నేలకానుతోన్నప్పుడు... సూర్యుడ్ని... నారింజపండు రంగులోఉన్న బంతిలాటి సూర్యుడ్ని... అదిమిపెడుతోన్న భ్రాంతి!

అద్భుతమయిన ఆ దృశ్యాన్ని ఎన్ని ప్రభాతాలు చూసినా ఆమెకి తనివి తీరదు.

రూప ముఖంలోకి ఒక వింత కాంతి ప్రవేశించింది — సూర్యోదయం వల్ల కాదు.

శరీరం తేలికయిన ఫీలింగ్—ఎక్సర్‌సయిజులు చేసినందువల్ల కాదు.

ఎన్నో రోజులుగా ఆమెని కలవరపెడ్తోన్న ఫీలింగ్ ఆమెకి మళ్ళీ కలిగింది.

ఒక్కసారి— ఒకే ఒక్కసారి అతను తనని దగ్గరికి తీసుకుని— గట్టిగా— ఊపిరాడనంత గట్టిగా కౌగిలించుకుని గాఢంగా ముద్దు పెట్టుకుంటే—?

ఆమె శరీరం సన్నగా వొణికింది— చలిగాలి మూలంగా మాత్రం కాదు— ఖచ్చితంగా!

* * *

రూప ఆ రోజు ధయిర్యంచేసి అతనింటికి వెళ్ళింది.

తెరిచిన తలుపుమీద మునివేళ్ళతో టాప్ చేసింది.

"యెస్. కమిన్!" పొరపాట్న ఆహ్వానం ముందొచ్చేసిందని తల త్రిప్పిన మదన్‌మోహన్‌ని చూస్తుంటే అర్థమైపోతోంది.

విసుగ్గా మొహంపెట్టి— న్యూస్ పేపర్ ప్రక్కన పెట్టి— 'ఎవర్నువ్వు'— అన్నట్టుగా నొసలు చిట్లించాడు.

చిర్నవ్వు నవ్వి— "మేం మీ ప్రక్కింట్లో ఉంటాం—" చెప్పింది.

"అయితే ఏవిటట?" అన్న చూపు!

చేతిలో డిష్ టీపాయ్ మీద చనువుగా పెట్టేయబోతుంటే— కసిరినట్టే అడిగాడు— "ఏమిటది?"

"రవ్వలడ్డూలు— గారెలు—"

"ఎందుకూ?" ఇంకా చిరాగ్గా అడిగాడు.

తింటానికి— అని ఫట్‌మని జవాబు చెప్పేది— ఇంకో సమయంలో అయితే— ఇంకో వ్యక్తితో అయితే—

కానీ ఇప్పుడు పరిస్థితి వేరు!

చుట్టూ చూసినట్టు చేసి— వినయంగా దించుకుని— "మీ మిసెస్ లేరు కదా— అందుకే" ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వబోయింది.

అతను విసురుగా లేచి— కుర్చీకి తగిలించిఉన్న వేసుకుంటూ గయ్యిమన్నాడు.

"సోవ్వాట్? ఆవిడ లేకపోతే పస్తుంటున్నానా?"

లేకపోతే ఈ ఊళ్ళో ఎవరెవరి పెళ్ళాలు ఊళ్ళరో కనుక్కుని వాళ్ళకి వండిపెట్టటం హాబీనా?..."

చాలా హార్ష్‌గా మాట్లాడాడు.

ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరిగాయ్.

ఏదో పోనీకదాని వస్తే— ఎంతవమానం?— ఎం నా ఆడపిల్లకదా— అభిమానంగా వెనక్కి గిరుక్కున వెళ్ళిపోబోయింది.

"చూడూ! అవి తీసుకెళ్ళు—" చెప్పాడతను.

పెద్ద బోడి గొప్ప— ఎందుకో ఇంతకోపం— వొక్కపట్టి డిష్ ఓసుకోబోయింది.

ఇంకా ఎక్కడో ఏదో ఆశ మిణుక్కుమిణుక్కుటూ—

"ఇవాళ నా బర్త్‌డే— తల్లిలేని పిల్లని—" అమ్మాయి కంఠం జీరపోయింది అప్పటికే—

అతను రిపెంటయ్యాడు.

గిల్టీగా చూసాడామెని— పట్టుపరికిణీ— జాకెట షిఫాన్ వోణి— జడమొదట్లో కనకాంబరాలు— కుచ్చులు!

క్షణంలో చూపు మరల్చుకున్నాడు.

"ఒన్‌మినిట్—" సర్దుకున్నాడతను. సారీ చెప్ప డిష్ మూతతీసి — రవ్వలడ్డులోంచి చిన్న తుంపుకున్నాడు. అతనింతటి క్రిటికల్ టైమ్‌లో జీడిపప్పు వచ్చేట్టు లడ్డూ తుంపటాన్ని ఆమె ఓర గమనించింది.

"మెనీ హేపీ రిటర్న్సు ఆఫ్ ది డే—" తి చెప్పాడు.

మెరిసే కళ్ళతో అడిగింది— "గిఫ్ట్ ఇవ్వరా?"

క్షణంసేపు తత్తరపడి — "ష్యూర్— ష్యూర్ అంటూ తన షర్ట్ జేబుకున్న పార్కర్ పెన్ తీసి వెంటనే.

అపురూపంగా అందుకుంది.

"బాగా చదువుకోవాలి!" అచ్చంగా చిన్న చెప్పినట్టే చెప్పాడు.

ఆ మాటతో అయిష్టంగా ముఖం పెట్టింది. పెన్ను నాజూకుతని పరిశీలిస్తూ గుమ్మందాకా వె ఏదో గుర్తొచ్చినట్టు తల వెనక్కి తిప్పి— "ఉ చెప్పాను. నా బర్త్‌డే ఇవాళ కాదు" విజయగ నవ్వింది.


"ఏయ్—" అతను లేవబోవ అపనమ్మకంతో!

"వ్వె...వ్వె..." వెక్కిరించేసి పరిగెత్తింది.

* * *

అతనితో అలా జరిగిన పరిచయం ఆ అమ భయాన్ని బదులు ధయిర్యాన్నిచ్చింది.

ఆ ధయిర్యంతోటే ఆ రోజు మళ్ళీ వెళ్ళిం



రాత్రి ఎనిమిదవుతోంది.

మదన్‌మోహన్ టీవీ చూస్తూ కూర్చున్నాడు.

అలికిడవ్వటంతో తల త్రిప్పాడు.

స్నేహపూర్వకంగా నవ్వింది రూప.

అతనింకా ఆ సంఘటన మర్చిపోయినట్టు లేదు.

"ఏమిటీ—" అడిగాడు— ఎందుకొచ్చావ్— అన్న ధోరణి ఉందా అడగటంలో.

"నాన్నగారొచ్చేసరికి ఆలస్యమవుతుందని చెప్పివెళ్ళారు."

ఆమె అదేమీ పట్టించుకోకుండా— గుమ్మంలోనే నిలబడి— బుద్ధిమంతురాలిలా చెప్పింది.

అతనా అమ్మాయినే చూస్తున్నాడు.

తలెత్తకుండానే చెప్పింది.

"ఇంట్లో ఒక్కదాన్నే ఉన్నాను. బోర్ కొడ్తోంది"

ఆమెకు తెల్సు— ఆ మాటన్న తర్వాత తలెత్తితే— తల తీసుకెళ్ళి రైలు క్రింద పెట్టుకోవాలన్పించేలా అతను చూస్తుంటుంటాడని.

అతను మాట్లాడలేదు.

ఆ అమ్మాయినీ— ఆ అమ్మాయి మనసునీ తూకం చేస్తోన్న తరాజు తాలూకు ముల్లులా ఉండిపోయేడు స్థిరంగా.

ఆ అమ్మాయే చెప్పింది.

"మా టీవీ పాడయిపోయింది.

చిత్రహార్ మీ టీవీలో చూడాలా?" ఆ అమాయకత్వాన్ని మాత్రం ఆ అమ్మాయి నటించలేదు.

"ఓ యెస్—" అతను కుర్చీలోంచి లేచాడు.

ఆమె అయిదేళ్ళ పిల్లలా ఆనందంగా వచ్చి సోఫా చివరన కూర్చుంది.

అతను ఆ గది బయటికెళ్ళాడు.

ఎక్కడికెళ్ళాడో ఆమెకర్థం కాలేదు.

టీవీలో ఎడ్వర్టయిజ్‌మెంట్లు వస్తున్నాయ్.

సరిగ్గా అయిదు నిముషాల్లో తిరిగొచ్చాతను. వచ్చి—

"చూడు! ఇతను టీవీ మెకానిక్!
పద! మీ టీవీకేమయిందో చూద్దాం!"

అన్చెప్పాడు.

అంతే! అప్రయత్నంగా రూప నిలబడిపోయింది.

అతని ప్రక్కన మెకానిక్‌ని చూసేసరికి ఆమె ముఖం తెల్లగా పాలిపోయింది.

ఇంతకంటె తిరస్కారం ఇంకెలా ఉంటుందీ?

ఎందుకూ— ఆడపిల్ల కొద్దిగా బయట పడితే ఈ మగాళ్ళు గ్రుడ్డీ— చెవుడూ— మూగతనం తెచ్చిపెట్టుకుంటారూ?

పాషాణాలవుతారెందుకూ?

ఎందుకూ హటాత్తుగా ప్రపరాఖ్యులయిపోతారూ?

* * *

'ఇందులో అర్థం కాకపోటానికేమీ లేదు.

మరెందుకూ అర్థం చేసుకోడు?

పెద్ద షరీఫ్ ఆద్మీ అయిపోతాడు.

భవనేమో పాలుతాగే పాపాయిని చేస్తాడు.

శ్రీరామచంద్రుడి పోజులు...' ఉక్రోషంగా అనుకుంది.

అలా అనుకోవటంలోకూడా ఆమెకి ఒకలాటి మురిపెం అన్పించింది.

ఎన్ని ప్రయత్నాలని చేయటం?

కాస్త అందిస్తే— అందుకుపోయే రకం అయ్యుండాలి.

అంతేగానీ— ఇలా విదిలించీ— అదిలించీ—

ప్చ్! ఇలా ఎన్నాళ్ళు?

అతను ఆఫీస్‌కెళ్ళిపోయేదాకా వాకిట్లోనే తచ్చాడుతుంది.



ఎవరు

హిస్టరీ మాస్టార్ అడిగారు.

"ఎప్పుడూ పోట్లాడుకునే ఇద్దరు శత్రువులెవరురా?"

"తల్లీదండ్రీ సార్" వెంటనే చెప్పాడు.

—పి. శ్రీనివాసమూర్తి (హిందూపురం)

ఆనందానికి అవధుల్లేవ్.

అతడ్ని ఆట పట్టించాలని—

"జీవితంలో ఇంత విలవయిన వార్తని చెప్పాను నాకు కాస్ట్లీ పార్టీ ఇవ్వాలి" అడిగింది.

"ఓ యెస్!" ఒప్పుకున్నాతను.

సాయంకాలం టీ తాగుతుంటే అడిగాడతను— "ఏమిటీ విశేషాలు?"

"ఏం విశేషాలు కావాలి?" టీజింగ్‌గా అడిగింది.

అతను సిగ్గుపడ్డాడు— అందంగా.

తలొంచుకున్నాడు— నీకు తెలీదా అన్నట్టు చూశాడు.

పట్టుబడిపోయిట్టుగా నవ్వాడు.

రూపకి ఇదంతా ఎంతో ఇష్టంగా ఉంది.

అంత రిజర్వుడ్‌గా ఉండే పెద్దమనిషేనా— ఈ మనిషి?

నిజంగా మగాడు ప్రేమిస్తే— అతగాడికి ఆడదానిపట్ల కోరిక నిర్వడితె పసిపిల్లాడయిపోతాడా?

ఆరాధనగా చూసిందతని వైపు.

కానీ— ఇదంతా తన కోసం కాదు. కలుక్కుమన్పించే భావం!

"వన్స్ ఏ బుద్దామెట్ ఎ బుడ్డీ—
అండర్ ఎ బనియన్ ట్రీ!
సెడ్ ద బుద్దా టు ద బుడ్డీ—
విల్ యు మ్యారీ మి—" చిన్నప్పటి రైమ్ చెప్పింది.

"ఏయ్—" అతను న్యూస్ పేపర్ మడిచి కొట్టాడు.

ఆమె నవ్వింది.

ఇద్దరి మధ్యా ఇప్పుడిప్పుడే చనువేర్పడ్తోంది.

ఒక సీక్రెట్‌ని పంచుకునే స్నేహితులమధ్య ఉండే సాన్నిహిత్యం!

ఏడ్వటం రూప ప్రకృతికి విరుద్ధం!

ఏడ్చే విషయాన్నయినా— ఎంజాయ్ చేస్తున్నట్టుగా కన్పించాలంటే చాలా మెచ్యూరిటీ కావాలి!

"ఆవిడ్ని తీసుకురాకూడదూ—
హోటల్ కెడదాం!"

ఆవిడంటేఉన్న ఇంట్రెస్ట్—

తనంటే ఉన్న నిర్లక్ష్యం— ప్రతి మాటలో— అడుగడుగులో కన్పిస్తోంది— గుండెల్ని పిండేస్తూ.

"వాళ్ళాయన వస్తున్నాట్ట ఇవాళ—" అబద్ధమాడింది

అతను అదోలా అయిష్టంగా అయిపోయాడు.

రూపకి తెల్సు— అతను బాధపడ్తోన్నాడని.

ఆమెకి అతని మీద జాలేసింది.

కోపమొచ్చింది— ప్రేమ కలిగింది.

అన్నీ కలగా పులగమయిన భావాలు.

తను కనపడకపోతే వెతుక్కునే మనిషి—

తనంటే పడిచచ్చే మనిషి—

తనని చూడటంకూడా ఇష్టంగా చూసే మనిషి—

తనకోసం ఏమైనా చేయగల మనిషి—

ఎదురుగా ఉన్నా గుర్తించడేం?

ఎందుకూ ఇతగాడికి ఆవిడంటే అంత ప్రేమా?

* * *

చాలా విషాదంగా, భారంగా వచ్చేడతను ఆ రోజు

వస్తూనే చెప్పాడు— తనకి ట్రాన్స్‌ఫర్ అయిపోయిందని.

రూప ఎక్కువ బాధపడింది. అపురూపమయిన పెన్నిధిని పోగొట్టుకోవాల్సిన టైమ్ వచ్చినట్టు!

అతని ధ్యాసంతా ఆవిడే!

ఒక్కసారి— ఒక్కసారి— అంటాడు.

రూప మనసులోనూ అదే ఫీలింగ్!

ఆవిడ కబుర్లు చెప్పటం వంకన వచ్చి కూర్చుండిపోతుంది.

అతను ఎదురుగుండా— ఇంకో అబ్బాయో— చిన్న అమ్మాయో కూర్చున్నట్టే ట్రీట్ చేస్తాడు.

కబుర్లు చెప్పటం అయిపోయాక— అకస్మాత్తుగా చీకటి పడ్డాక—

'హమ్మో! ఇంత వేళయ్యింది— ఇక వెళ్ళిపోరాదా—' అన్నట్టు చూస్తాడు. ఒకటి రెండుసార్లు చెప్పాడు కూడాను.

మనస్సు నొచ్చుకున్నా— చంపుకుని— రూప కదలకపోతే అతను ఇబ్బందిగా కదులుతాడు.

అసౌకర్యంగా ఫీలవుతాడు.

ఉండబుద్ధవ్వక రూప— తనే వచ్చేస్తుంది.

ఓ ప్రక్కన— కొండంత దిగులు— అతనెళ్ళిపోతున్నాడు— ఇక కళ్ళతో చూసే భాగ్యంకూడా ఉండదు కాదాని!

అతనికీ అదే దిగులు... ఆమె గురించి.

సామానంతా ప్యాక్‌చేయటం అయిపోయింది.

వెళ్ళేరోజు కూడా నిర్ణయమైపోయింది.

మనిషంతా అదోలా అయిపోయాడు— డీలాగా!

అతడి మానసిక పరిస్థితని రూప మాత్రమే బాగా అర్థం చేసుకోగలిగింది.

ఆమెకూడా అదే స్థితిలో ఉంది కాబట్టి.

అతడ్ని ఇంకా— ఇంకా— వెయిటింగ్‌లో— డిజప్పాయింట్‌మెంట్‌లో పెట్టటం ఆమెకిష్టం లేకపోయింది.

ఆ రోజు ఆ ఉత్తరం తీసుకొచ్చి ఇచ్చింది.

మరుసటిరోజు రాత్రి— సరిగ్గా పదిన్నరకి వస్తానని— కబురు.

అతని ఆనందం అంబరాన్ని తాకింది.

"ఆ రాత్రి తెల్లారితే— ఎట్టి పరిస్థితుల్లోనూ అతను వెళ్ళిపోయి జాబ్‌లో జాయినవ్వాలి.

మరి ఆనందంకాక ఇంకేవిటే?

"చెప్పు రూపా? ఏం కావాలి? నీకేం కావాలి?..." ఆమె చేతుల్ని పట్టుకుని ఊపేశాడు.

రూప నవ్వింది— అదోలా!

అతడు రూపని— పట్టించుకునే స్టేజ్‌లో లేడు.

ప్రపంచంలో చాలా విషయాల్ని ఎంతోమంది పట్టించుకోరు.

పట్టించుకుంటే అవి హిమాలయ పర్వతాలవుతాయ్! బాధిస్తాయ్!






నిషేధం

సినిమా వాళ్ళంటే మందుకొట్టడం, సిగరెట్ తాగడం లాంటివి అత్యంత మామూలు విషయాలనేది జనంలో ఓ నమ్మకం.

చాలామంది నటులు తాము మద్యం సిగతాగడం మానేసినట్టు ప్రకటిస్తుంటే ఆశ్చర్యపోతుంటారు జనం.

ఇలాగే రాజ్‌బబ్బర్ కూడా ఆశ్చర్యపరుస్తూ స్మితాపాటిల్ మరణించాక— అప్పట్నించీ మందు ముట్టుకోవడం లేదంటున్నాడు.

అంతేకాదు, ఈ మధ్యనే సిగరెట్ కూడా మానేశాట్ట!

ఈ 'నిషేధం' ఎన్నాళ్ళుంటుందో?

—బి.పద్మజ

అలాటి విషయాల్లో స్త్రీ హృదయం ముఖ్యమైంది.

పట్టించుకున్నా— పట్టించుకోకపోయినా— ఆ హృదయం మౌనంగా ప్రలికేస్తూనే ఉంటుంది.

* * *

రూప తలంటుపోసుకున్న వెంట్రుకల్ని వొదులొదులుగా ఒక్క జడ అల్లుకుంది. రెండు మూరల మల్లెపూలు పెట్టుకుంది.

చెవులకి ముత్యాల టాప్స్ పెట్టుకుంది.

కళ్ళకి కాటుక దిద్దుకుంది.

పచ్చిపాలలాటి తెల్లటిచీర కట్టుకుంది.

అంత శ్రద్ధగా తయారై— ట్యూబ్ లైట్ వెల్తుర్లో— డ్రెస్సింగ్ మిర్రర్‌లోకి చూసుకున్న ఆమెకి దుఃఖమొచ్చింది.

'ఏం? తనకేం తక్కువ?

ఆ ఎదురింటావిడకంటే తనకేం తక్కువ?

బ్రా సైజ్‌కూడా తనదే పెద్దది...' అంత ఉక్రోషం అన్పించింది ఆ అమ్మాయికి.

వర్షంలా రాబోయిన దుఃఖాన్ని... ఆపుకుని, తనని తానే ఓదార్చుకుంది.

ఆమె అరచేతుల్లో చిరుచెమటలు పట్టాయ్ !

అచ్చంగా ఎదురింటావిడలా ఉన్నానా? లేనా అనుకుంది. — బొడ్డుక్రింద కట్టుకున్నచీరని చూసుకుని.

తను చేయబోతున్న ధయిర్యాన్నీ— పనినీ తలచుకుంటే— భయమేసింది... తెగింపు— ఎంతటి ధయిర్యాన్నయినా ఇస్తుంది.

ఎక్సయిట్‌మెంట్— ఎక్స్‌పెక్టేషన్—

అన్నీ పకడ్బందీగా ప్లాన్ వేసుకుంది— అతనింట్లో రాత్రి ఫ్యూజ్ ఫెయిలయ్యే ఏర్పాటు దగ్గర్నుంచి రిస్క్ తీసుకుంది.

పదకొండవుతుండగా— తడబడే అడుగుల్తో... నేల మీద ఆనకుండా పడ్తోన్న అడుగుల్తో— అతనింట్లోకి అడుగు పెట్టింది.

ప్రేమ గుడ్డిది—
వేరే చీకటి అక్కర్లేదేమో—

అతను చేతులు చూచాడో...

ఆమే ముందుగా వెళ్ళి అతని చేతుల్లో వాలిందో చెప్పటం కష్టం—

* * *

అతను ఎర్లీ మార్నింగ్ వెళ్ళబోతూ— రూపకోసం చాలాసేపు వెయిట్‌చేశాడు.

నిజానికి ఆ టైమ్‌లో రూప కన్పిస్తే— ఆ అమ్మాయిచేసిన సహాయానికీ— తీసుకున్న శ్రమకీ— ముద్దు పెట్టుకుందామనికూడా అతనికి అన్పించింది.

అతనికి ఆ అమ్మాయి మనస్సు ఎప్పుడోనే తెల్సు!

కానయితే ఇన్‌ఫాచ్యుయేషన్ గురించి చెబ్దామనీ—

బుద్ధిగా చదువుకోమని సలహా ఇద్దామనీ—

చాలా చాలా అనీ అనుకున్నాడు.

ఎంతసేపు వెయిట్ చేసినా రూప బయటికి రాలేదు.

ఆ అమ్మాయిపట్ల కృతజ్ఞతతో— కన్పర్శిలో— భారమైన మనస్సుతో— నిరాశతో— కదిలాడతను.

*



పొన్లు

పేపర్ చదువుతూ తాతయ్య "ఓర్నాయనోయ్ ఒక ఆడది ఇంత బరువుదంటే నేన్నమ్మను'?

"అందులో ఏం వుంది తాతయ్యా?"

"ఓ ఆంగ్ల మహిళ రెండువేల పౌనులు పోగొట్టుకుందని వుందమ్మో"

—ఎస్. జితేందర్
(గోవింద్‌పేట)

